# ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించిన...

**– ఎన్.హెచ్.ఆర్.ఎస్.జే ఇండియా జిల్లా కమిటీ సభ్యులు**

**నారాయణఖేడ్ జనవరి 29(సందేశం టైమ్స్:** సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజనం అనంతరం పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై అస్వస్థతకు గురయ్యారు. ఒక్కసారిగా విద్యార్థులకు వాంతులు, తలనొప్పి, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించడంతో పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే స్పందించి బాధిత విద్యార్థులను నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధిత విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్య సేవలు



అందించాలని, అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయిలో చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కోలుకునే వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ మాట్లాడుతూ, పాఠశాలలో ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన లోపాలు, నిర్లక్ష్యం కారణమా అనే విషయాలను సంబంధిత అధికారులు పూర్తిగా విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించాలని కోరారు.బాధిత విద్యార్థులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మేడికుంద గ్రామ పంచాయతిలో తొలి గ్రామసభ విజయవంతం

**– సర్పంచ్ యన్ చంద్రకళ ఆధ్వర్యంలో**

**వట్పల్లి జనవరి 29( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా** వట్పల్లి మండలంలోని మేడికుంద గ్రామ పంచాయతిలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ నాలచెరు చంద్రకళ గారి ఆధ్వర్యంలో గురువారం (29-01-2026) ఉదయం 10.00 గంటలకు తొలి గ్రామసభను విజయవంతంగా నిర్వహించారు.ఈ



గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, చేపట్టవలసిన పనులపై నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలు, త్రాగునీరు విడిచే వ్యక్తి నియామకం, మురికి కాలువల శుభ్రత, చెత్తను విచ్చలవిడిగా వేయకుండా నియంత్రణ వంటి అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు.అలాగే పల్లె ప్రకృతి వనంలోని బోర్‌బావిని సద్వినియోగం చేసుకోవడం, నర్సరీని సక్రమంగా నిర్వహించడం మరియు అవసరమైతే స్థలం మార్పు చేయడం, గ్రామంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు, యూకేజీ వయస్సు గల పిల్లలను నూతనంగా ప్రారంభమైన ప్రీ-ప్రైమరీ పాఠశాలలో చేర్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది.పాఠశాల ప్రాంగణంలో మొరం ఏర్పాటు, పానాది దారుల వెంట మొరం వేసే అంశం, పంచాయతీ భవనం సమీపంలో రెండు స్థంభాల మధ్య కరెంటు తీగ ఏర్పాటు చేయాలని గ్రామసభలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరేనోళ్ళ నిర్మల, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్వర్, మాజీ ఎంపీటీ శంకరప్ప, మాజీ సర్పంచ్ నాగయ్య, విట్టల్, సార ప్రవీణ్ గౌడ్, డీలర్ బేతయ్య, సాయికృష్ణ హెడ్మాస్టర్‌తో పాటు పలువురు గ్రామ ప్రముఖులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పండరీపూర్‌లో కరణ్ గజేంద్ర భారతి మహారాజ్‌ను దర్శించుకున్న

**– జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్గుట్టపు మచ్చేందర్**

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ జనవరి 29**
పండరీపూర్ మహారాష్ట్రలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం పండరీపూర్ శ్రీ విఠోబా దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా నిర్వహించిన పవిత్ర పాదయాత్రలో +వీ= ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు గుట్టపు మచ్చేందర్ పాల్గొని భక్తులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీశ్రీశ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్‌తో పాటు అవధూత్ మహారాజ్‌ను దర్శించుకుని వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, వెంకట్రాం రెడ్డి స్వామి, నారాయణఖేడ్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, రుద్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, ధామర్గిద్దా మాజీ ఎంపిటిసి సాయిలు, మాజీ సర్పంచ్ శంకర్ సాగర్, గంగపూర్ మాజీ సర్పంచ్ నారాయణ సాగర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుట్టపు మచ్చేందర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు సేవాభావం తోడైనప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, పండరీపూర్ వంటి పుణ్యక్షేత్రాల్లో జరిగే కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతి, మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వేలాది



మంది భక్తులు పాల్గొన్న ఈ పాదయాత్ర భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగింది.

# మున్సిపల్ ఎన్నికల సందడి:

# 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఎదురుగట్ల లక్ష్మి నామినేషన్

**ఖమ్మం, సందేశం టైమ్స్ – ఖమ్మం/ఏదుళ్లపురము:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఖమ్మం జిల్లాలోని ఏదుళ్లపురము మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా, 23వ వార్డు కౌన్సిలర్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా ఎదురుగట్ల లక్ష్మి నేడు తన నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.



**నామినేషన్ వివరాలు:**
గురువారం (జనవరి 29, 2026) మధ్యాహ్నం 12:30 గంటలకు రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. దీనికి సంబంధించి రూ. 1250/- (అక్షరాలా వెయ్యిన్ని రెండువందల యాభై రూపాయలు) నామినేషన్ డిపాజిట్ మొత్తాన్ని కూడా చెల్లించి రశీదు పొందారు.

**పరిశీలన తేదీ:**
ఎన్నికల నిబంధనల ప్రకారం, అభ్యర్థి దాఖలు చేసిన నామినేషన్ పత్రాల పరిశీలన ఈ నెల 31వ తేదీ (జనవరి 31, 2026) ఉదయం 11:00 గంటలకు స్త్రీ శక్తి భవన్, ఎం.పి.డి.ఓ. ఆఫీస్ నందు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం అభ్యర్థి అనుచరులు మరియు మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధియే తన ధ్యేయమని ఈ సందర్భంగా అభ్యర్థి పేర్కొన్నారు.

# ఫుడ్ పాయిజన్ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే

**– డా. పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యార్థులకు పరామర్శ**

**నారాయణఖేడ్జనవరి 29( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీసుకున్న అనంతరం ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను ఖేడ్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకున్న నారాయణఖేడ్



శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని చిన్నారులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించిన ఆయన, ఈ ఘటనకు కారణమైన అంశాలపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యా అధికారులకు సూచించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని, పిల్లలకు పూర్తి స్థాయిలో చికిత్స అందుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు గ్రామ ప్రజలు, విద్యాధికారులు, వైద్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టం లేని పెళ్లి కారణంగా ఆత్మహత్య

**– ఇలాంటి ఘటనలు నిజంగా మనసు కలచివేస్తాయి**

**సందేశం టైమ్స్**
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం జనగామ గ్రామానికి చెందిన మోకిర అనూష (21) అనే అమ్మాయికి మూడు నెలల క్రితం రాజశేఖర్ తో వివాహం జరిగింది. అయితే పెళ్లి ఇష్టం లేకపోవడంతో బుధవారం సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి బాల మల్లయ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, అయితే . అనుష మృతి పై ఎలాంటి అనుమానం లేదని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడని బీబీపేట్ ఎస్సై కొండా విజయ్ తెలిపారు.



# లింబూర్ గ్రామంలో వీక్లీ మార్కెట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్..

**సందేశం టైమ్స్**



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వీక్లీ మార్కెట్ ను గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.ప్రతి గురువారం గురువారం లింబూర్ గ్రామంలో వీక్లీ మార్కెట్ ఉంటుందని గ్రామ సర్పంచ్ తెలిపారు,డోంగ్లి మండలంలోని వివిధ గ్రామా ప్రజలు తరలి వస్తున్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానేవార్ సంతోష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ శశిధర్,గౌలే శ్రీకాంత్,బలరాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణా పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్..

**సందేశం టైమ్స్**
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గురువారం పరిశీలించారు, గ్రామ సర్పచ్ సుజాత శివారెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి. ఇల్లు నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు,ఇల్లు నిర్మాణా పనులు పూర్తి చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్,సిద్దు పాటిల్, గౌలే శివాజీ, గంగాధర్,లబ్ధిదారులు పాల్గొన్నారు,

# మాడిఫైడ్ సైలెన్సర్లపై ఉక్కుపాదం - శబ్ద కాలుష్యం చేస్తే వాహనాల సీజ్

**సంగారెడ్డి, జనవరి 29( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)**




బైక్ సైలెన్సర్లను మాడిఫై చేసి భారీ శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ స్పష్టం చేశారు. ఆయన ఆదేశాల మేరకు సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మాడిఫైడ్ సైలెన్సర్లతో శబ్ద కాలుష్యం కలిగిస్తున్న వాహనదారులను పట్టుకుని మోటారు వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించినట్లు తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేని, సరైన పత్రాలు లేని వాహనదారులపై కూడా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇకపై పట్టణంలో ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి హెచ్చరించారు.

# 6వ వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా జెల్ల అశ్విని నామినేషన్

**అందోల్, జనవరి 29 (సందేశం టైమ్స్ -- సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి. సంగమేశ్వర్):**
సంగారెడ్డి జిల్లా అందోల్ మండల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ కౌన్సిలర్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా జెల్ల అశ్విని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ప్రజల మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఆమె పేర్కొంటూ, వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో ఆమెకు మద్దతుగా పలువురు అనుచరులు, స్థానికులు హాజరయ్యారు.



పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.